"వదినమ్మ ఏమందండీ" అంది సుభద్రమ్మ

కూతురు శ్యామల ఇప్పుడు తొమ్మిదో యేడు... శ్యామల నాలుగో తరగతి చదువుతూంది. వెంటనే కాకపోయినా — మరికొంత కాలాని కయినా— శ్యామలను — తన అక్క కొడుక్కిచ్చి పెళ్లి చేయాలనే తలంపు రవణ కుంది. అతడు గూడా ఒకటి రెండు మార్లు వెళ్ళి, పెండ్లి రాయబారాలు జరిపాడు. ఆదిలక్ష్మికి యెన్నో విధాలుగా చెప్పాడుకూడాను. ఏదో చెప్పి, తమ్ముణ్ణి, అప్పటికి సంతృప్తి పరుస్తూంది ఆదిలక్ష్మి, ఏమైనా ఆమె దృష్టి — అనంతరామయ్య కూతురు లక్ష్మిమీదనే వున్నదని చెప్పక తప్పదు. అది కేవలం — అన్నగారి మీద వున్న ప్రేమ మూలంకంగా కాదు. ఆదిలక్ష్మి అన్నదమ్ముల్ని సమ దృష్టితోనూ, సమ వాత్సల్యంతోనూ చూస్తూంది. కాని— అనంతరామయ్య కుటుంబీకుడు—పెళ్ళి చేయవలసిన ఆడపిల్లలు అతడికి అరడజను మంది వున్నారు. ఆర్థికంగా యిబ్బందుల్లో వున్న అన్నయ్యకు, సహాయపడాలనే తలంపు — ఆదిలక్ష్మి కుంది అందువల్లనే ఆమె ఆ విధంగా నిశ్చయం చేసుకోవడం.

అనంతరామయ్య ఆ రాత్రి ఎనిమిది గంటలవేళ స్వగృహానికి చేరుకున్నాడు. చిన్న పిల్లలు అప్పటికే తిండి తిని నిద్రపోగా ... పెద్ద మొగపిల్లలు చదువుకుంటున్నారు. లక్ష్మి, ఆ తరువాత పిల్లా తల్లిదగ్గర కూర్చుని, ఆవిడ నేర్పుతున్న పాటను నేర్చుకుంటున్నారు.

తండ్రినిచూడటంతోటే పిల్లలిద్దరూ—వీధిలోకెళ్ళి, అరుగు మీద కూర్చుని, వెన్నెట్లో కబుర్లు చెప్పుకోటం మొదలెట్టారు.

సుభద్రమ్మ భర్తకు కాళ్ళు కడుక్కోటానికి, నీళ్ళు తెచ్చి యిచ్చింది. అతడి వయిపు చూసింది...కాళ్ళు కడుక్కుని, పడక కుర్చీలో కూర్చుని తువ్వాలుతో తుడుచుకుంటూంటే. "వదినమ్మ ఏమందండీ?" అని ఆదుర్దా కనబరుస్తూ ప్రశ్నించింది సుభద్రమ్మ.

చెల్లెలు హితబోధ, అనంతరామయ్య మనసులో మెదులుతూంది. అంతా సవ్యంగా జరిగేవరకూ — రహస్యంగానే వుంచుకుందా మనుకుంటున్నాడతను. ఎంతఅంతా కావలసినవాళ్లే అయినా— ప్రతి ఒక్కళ్లకూ స్వార్థం వుండటం తప్పదుకదా? అనంతరామయ్య పట్లా అంతే!

అతడికి భార్యతో అక్కడ జరిగిన విషయాలు చెప్పడం ఇష్టంలేదు. ఆమె పద్ధతి అతడికి తెలుసు! నోటో నువ్వుగింజ దాగని తత్త్వం ఆమెది. ఆమెతో కనక — జరిగినది — జరిగినట్లుగా— పూస గుచ్చినట్లుగా చెప్పినపక్షంలో — అంతా తప్పక తారుమా రవుతుంది.

—ఈలా తలబోసిన అనంతరామయ్య కటువుగా "ఏమీ అవలేదు" — అన్నాడు.

సుభద్రమ్మ, ముఖం వెల, వెల బోయింది. ఆ జవాబు ఆమెకు సంతృప్తి కలిగించలేదు.

"ఏమీ ఎందుకవదు? ఏదో ఒకటి తేల్చుకుని వస్తానని చెబుతూనే మీరు బయలుదేరారుగా"— అం దామె తీవ్రంగా.

అనంతరామయ్య కీ మారు నవ్వు వచ్చింది: "సరే అయితే తేల్చుకునే వచ్చాను" అన్నా డతను.

సుభద్రమ్మ నవ్వి, "మరికవేం? ఏమన్నారు?" అంది—

"ఏ మంటేంలే? నీ నోటో నువ్వుగింజ దాగదు. కొద్ది రోజులు ఓపిక పట్టు, అప్పుడు నీ కంతా అర్థమవుతుంది" —మందహాసంతో భార్యవైపు చూశాడు అనంతరామయ్య.

"ఆడవాళ్ళ కటువంటి మాటలు తృప్తి నిస్తాయా?"

"ఏమండీ? ఏం జరిగిందో చెప్పరూ" — బతిమాలే ధోరణిలో భర్త కళ్ళల్లోకి చూసింది సుభద్రమ్మ.

"ఏం.. చెప్పనే ..ఆ... అంతా మన కనుకూలంగానే జరిగింది ... సరా" ... ఈ విధంగా భర్త అనటంతో సుభద్రమ్మ ఆదుర్దా మరింత పెరిగింది... అక్కడ జరిగిన చర్చ ఏమిటో తెలుసుకోవాలని, ఆమె ఆరాటపడుతూంది.

"ఏమండీ? అలా అంటే యేలా చెప్పడం ... అసలు జరిగిం దేమిటి?" ... జాలిగా అడిగిన సుభద్రమ్మ ప్రశ్న అది.

"నీ కంటే మా చెల్లెలే నయం. ఎంత దూరం ఆలోచించిందోగాని... అంతా జరిగేవరకూ రహస్యంగానే వుంచమంది...నువ్వు మాత్రం — మంచి చెడ్డలు ఆలోచించకుండా ఏం జరిగిందో చెప్పమని వేధించుకు తింటున్నావు. అందులోనూ నీ దగ్గర రహస్యం దాగదు.... నోటో నువ్వుగింజ దాగదనే సామ్యం కూడా నీ వల్లనే పుట్టిందేమో కూడా..."

సుభద్రమ్మలో రోషం ప్రవేశించింది. దనితో— కళ్ళ నీళ్ళ వాటంతట అవే ప్రవేశించాయి. ఆ కళ్ళ నీళ్ళతో జాలి కలిగేలా భర్త వైపు చూస్తూ "ఏమండీ వదిన ఏమన్నదో ... అన్నగా రేమన్నారో... ఎలా నిశ్చయం చేసుకున్నారో చెప్పరుకదూ?" అనడిగింది. "మ రేముంది? "నీ నోటో రహస్యం దాగదు.ఆ రహస్యం దాచుకున్నావా...నష్టం పొందేవాళ్ళమేమనం.నీకూతురు అయినింట పడి సుఖించాలంటే — ప్రసాదుతో మన అమ్మాయికి పెళ్లి జరగాలంటే — యిది రహస్యంగా వుంచాలి... నీ తోటికోడలి కయినా తెలియనీయ కూడదు—తెలిసిందా?" అంటూ తనకు రామ్మూర్తి తోనూ, ఆదిలక్ష్మితోనూ జరిగిన సంభాషణ వివరాలు చెప్పాడు అనంతరామయ్యసుభద్రమ్మ సంతోషాన్ని వ్యక్త పరుస్తూ "హమ్మయ్య! నా బెంగ తీరిపోయిందండీ... ఎవళ్ళేమనుకుంటేనేం — ప్రసాద్ — మన మేనల్లుడే కాదు—అల్లుడు కూడాను...లక్ష్మి పెళ్లి విషయంలో మరేం దిగులు మనకు లేదు... ఒదిన ఆదిలక్ష్మికి మన కష్ట సుఖాలు పూర్తిగా తెలుసు. పైగా సమర్థురాలు కూడాను. కానీ డబ్బయినా ఖర్చు చేయ వలసిన అవసరం లేకుండా—ఆవిడ తలచిందంటే— మన లక్ష్మి పెండ్లి జరిగిపోతుంది" అంది.

"ఏమయినా... రేపు తాంబూలాలు పుచ్చుకునే వరకూ యీ సంగతి రహస్యంగానే వుంచాలి. మా వాళ్ళకు గూడా తెలియనివ్వగూడదు. తెలిసిందా మొదటికే వస్తుంది." భార్యవైపు చూస్తూ అనంత రామయ్య అన్నాడు.

"ఆ సంగతి నాకు అంతబాగా చెప్పాలాండీ? నాకు మాత్రం తెలియదూ? అందులో నా కూతురి నోటిలో నేను మన్ను కొట్టుకుంటానా?" — సుభద్రమ్మ నవ్వింది.

"అది కాదే... నిన్ను పొగడుతూ నాలుగ మాట లంటే — ఉబ్బిపోయే మనిషివి. అందుకే నీ నోట నువ్వుగింజ దాగదంట — మా చెల్లెలు వూరికే అన లేదు..." అని అనంతరామయ్య అంటూవుంటే...

"రహస్యం ఎలా దాచాలో నాకూ తెలుసులెండి— మీరే దాచే మహానుభావులు కారు... సరి... శ్రమ పడి వచ్చారు. ప్రొద్దు పోయింది కూడా. ముందు భోజనానికి లేవండి"—అంది సుభద్రమ్మ, వంటగది వైపు నడుస్తూ....

అనంతరామయ్య యేమిటో యోచిస్తూ భోజనానికి లేచాడు.

✦ ✦ ✦

మర్నాటి సాయంకాలం... సుభద్రమ్మగారింటికి రమణ భార్య లలిత వచ్చింది. రాగానే "ఏం అక్కయ్యా...బావగారు ఎక్కడికో వెళ్ళారటగ" అంది.

"అవునమ్మా" — అంది సుభద్రమ్మ.

"మావారితో బావగారు అంతా చెప్పారులే... మధ్యాహ్నం రెండు గంటల వేళ ఆయన మా యింటికి వచ్చారుగా" ...లలిత యీ విధంగా అనటంతో... సుభద్రమ్మ తన తలంపులను మార్చుకుంది. భర్త బడికి వెళ్తూ వాళ్లింటికి వెళ్ళినమాట నిజం. వెళ్లి నప్పుడు యేమైనా చెప్పటం జరిగిందేమో మరి... సుభద్రమ్మ కంగారు పడుతుండగా.

"నా కంతా తెలిసిందిలేవమ్మా ... ఇంతకూ వాళ్ళు యేమన్నారు?" అని లలిత తిరిగి ప్రశ్నించింది.

"అంతా విన్నప్పుడు తిరిగి నాచేత చెప్పించటం దేనికి?" —అంది సుభద్రమ్మ తప్పించుకొన ప్రయత్నిస్తూ, లోలోపల "రహస్యం" అని తనతో చెప్పిన భర్తే బయటపెట్టినందుకు బాధపడుతూ.

"ఏదో చెప్పారు... నే నేదో పనిలో వుండటంవల్ల తిన్నగా వినిపించుకోలేదు..." అంది లలిత తమాషాగా. "రేరికగా రాత్రికి మరిది గారిని అడుగు. ఆయనే చెబ తాడు—" అంది సుభద్రమ్మ.

లలితకు కోపం ముక్కుటంగా వచ్చింది ... కాని సంగతులు తెలుసుకోదలిచిన దవటంవల్ల యెలాగో చిన్నగా నవ్వి; "అడిగి తెలుసుకోవచ్చునని నాకూ తెలుసునమ్మా ...నువ్వు అక్కయ్యవుగనుక...బావగారు ఆయనతో ఎలాగ దాపరికం లేకుండా మాటాడు తారో అలాగే నువ్వు యీ చెల్లెలంద అభిమానం చూపిస్తా వనుకున్నాను. ఏమయినా కావలసినవాళ్ళం. ఒకరు బాగున్నారంటే చూసి, సంతోషించేవాళ్ళం గానీ, యేడ్చేవాళ్ళం కాదుగదా... అందులోనూ లక్ష్మిని ప్రసాద్కిచ్చి చేసే తలంపులో మీరు వున్నారని నాకు తెలియదు కనుకనా? వాడు పుట్టినప్పుడే— "లక్ష్మి పెళ్ళాం" — అని వాళ్ళ అమ్మ స్థిరపరచింది. నా మట్టుకు నేనూ అలాగే అనుకున్నాను. అందుకనే నీ మరదిగారు యీమధ్య వాళ్ల దగ్గరకెళ్ళి చెప్పి వస్తా నంటే..."ఛా అదేమిటండి. వాళ్ళు పెద్దగా ఆశపెట్టు కునివుంటే. లక్ష్మిని ప్రసాద్కిచ్చే పెళ్లిచేసుకోనివ్వండి. పాపం వాళ్ళు పిల్లలు కలవాళ్ళు" అన్నాను. నే అలా అనటంవల్ల నీ మరదిగారు తగ్గిపోయారు; ప్రయత్నించటం మానుకున్నారు. నిన్న బావగారు వెళ్లారంటే మేం యెంతగానో సంతోషించాం. విశేషాలు తెలుసుకో టానికి ఎంతో ఆదుర్దా చూపించాం. కానీ అక్కయ్యా... నువ్వుమాత్రం నన్ను అర్థంచేసుకో కుండా ...రహస్యం రహస్యంగానే వుంచాదా మనుకుం టున్నావు. సరేలే — రాత్రి ... ఆయన్నే అడిగి తెలుసుకుంటాను" అంటూవుంటే, సుభద్రమ్మ తగ్గిపోయి: "చెల్లమ్మా! వారు నిజంగా మరదితో చెప్పారా?" అనడిగింది.

"చెప్పకుంటే చెప్పారని నే యెందు కంటానూ? ఆ సమయంలో నే నేదో పనిలో వుండటంవల్ల సంగతులు తెలుసుకోలేకపోయాను. గానీ... లేకుంటే నీకు లక్ష్మి పెళ్లి సంగతి నేనే చెప్పేదాన్ని" — ఈ విధంగా లలిత అనటంతోటే, సుభద్రమ్మ పూర్తిగా తన వుద్దేశాన్ని మార్చుకుంది. మధ్యాహ్నం — భర్త వాళ్ళింటికి వెళ్ళటం లాగా చెప్పినా, మరిది మనస్సు మారిన సంగతి తెలిసి వాళ్లతో నిజాన్ని భర్త చెప్పారేమో? చెప్ప కుంటే భర్త వూరికెళ్ళినట్లుగా—తోటికోడలు లలిత కెలా తెలుస్తుంది? ఆమె యోగక్షేమాలు యెలా చెబుతుంది? భర్త తప్పకుండా చెప్పేవుంటాడు. వాళ్ళు తప్పక తమ వుద్దేశాన్ని మార్చుకొని వుంటారు. అటువంటప్పుడు రహస్యాన్ని తను దాచి — వాళ్ళ ఆగ్రహం పొందడం దేనికి? రహస్యం యెలాగూ బయటపడిందిగదా? ఇప్పుడు కాకున్నా రాత్రికయినా లలిత మరదిని కనుక్కొని విషయం తెలుసుకుంటుంది గదా? అటువంటప్పుడు — తనకు తానే సంగతి తోటి కోడలుకు చెప్పి — సంతోషపరుస్తే అందంగా వుండదూ?

—ఈలా వూహించిన సుభద్రమ్మ యదార్థ విషయాల్ని (భర్త చెప్పిన మాటలను) పూస గ్రుచ్చి నట్లుగా లలితకు చెప్పి

"మీ రంతా సహాయం చేయాలి చెల్లెలూ" అంది.

లలిత వికటంగా నవ్వుతూ "నువ్వు చెప్పాలా అక్కా లక్ష్మి పెళ్ళంటే మా యింట్లో పెళ్ళన్న మాటే. సాయంకాల మైంది. మరి వస్తాను" అంటూ వెళ్ళిపోయింది!

✦ ✦ ✦

మర్నాటి మధ్యాహ్నం పన్నెండు గంటల వేళ... అప్పుడే బస్ దిగిన రమణ, అక్కగారింటికి చేరుకు న్నాడు. ఆదిలక్ష్మి, భర్త రామ్మూర్తిగూడా యింటి దగ్గరే వున్నారు. ఆదిలక్ష్మి చెంబూ నీళ్ళతో తమ్ముని దగ్గరకు వచ్చి, యిచ్చి "ఇంటి దగ్గర నుంచేనా రావటం? అంతా కులాసా అని భోజనం చేయవ్వగాని మడిగట్టుకో" — అంది ఆప్యాయంగా

# వైద్య లోపం?

నడుం వంగిన వృద్ధు డొక డాక్టరు వద్దకు వచ్చి కోపంతో యిలా అన్నాడు :

"మీ దంతా వచ్చి మోసం! 1915 లో మీ దగ్గర దగ్గుకు మందు పుచ్చుకున్నాను. దానికి మీరు మూడు రూపాయల బిల్లు పంపారు."

"ఇంతకూ మీ దగ్గు నయం చేశాను కాదటండీ" అన్నాడు డాక్టరు.

"ఏం నయమో, నా బండలు నయం! చూడండి యిప్పుడు నాకు మళ్ళీ తుమ్ములు ప్రారం భించాయి" అన్నాడు వృద్ధుడు.

**ఆశాభంగం**

"రబ్బరు త్రాడుతో కట్టబడిన అయిదు రూపాయల నోట్లకట్ట యెవరేనా పారవేసుకున్నారా?" అని అడిగాడు బస్సు కండక్టరు బస్సులోని జనాన్ని.

"ఔను" అంటూ పదిమంది అరిచారు.

"ఇదో. రబ్బరుత్రాగుహుపాత్రం దొరికింది" అన్నాడు కండక్టరు.

రవణ కోపం ప్రదర్శిస్తూ: "ఇంటి దగ్గర నుంచే, అంతా కులాసాయే" ముందు నాకు అనుకూలం సమాధానం యివ్వండి. అసలు భోజనం సంగతి" అన్నాడు. రామ్మూర్తి అర్థంగాక, నిర్ఘాంత పోతూ వుంటే! "ఏమిట్రా తమ్ముడూ అది... వయస్సు వను న్నకొద్దీ క్రూరతనం వేషాలు పెరుగుతున్నాయే" అంది ఆదిలక్ష్మి...

"అవును. నావన్నీ క్రూరతనం వేషాలూ... మీ వన్నీ పెద్దతనం వేషాలూ... ముందు యీ సంగతి చెప్పండి" ... అని రవణ వేగంగా యేమిటో చెప్పబోతూంటే...

"ముందు కాళ్ళుకడుక్కోవోయ్" ... అన్నాడు రామ్మూర్తి.

"కాళ్ళూలేవు... గీళ్ళూ లేవు...ముందీ సంగతి తేల్చి చెప్పండి. నేను మీకు కావాలా అక్కర్లేదా?" అన్నాడు రవణ.

"నువ్వు అక్కర్లేక పోవటం ఏమిటి తమ్ముడూ... ముందు మడీ కట్టుకో" —అంది ఆదిలక్ష్మి.

"నే కావలసివస్తే...మా శ్యామలను మీ ప్రసాదుకు చేసుకోవాలి."

ఆదిలక్ష్మి తెల్లబోతూంటే—రామ్మూర్తి నవ్వుతూ అలాగే చేయచ్చు లేవోయ్"—అన్నాడు.

"చేయవచ్చునేమిటి? చేద్దామను ... మువ్వా సంగతి కచ్చితంగా తేల్చితే గానీ మీ యింటో నే భోజనం చేసేదిలేదు."

—ఈ విధంగా రవణ అనటంతోటే ఆదిలక్ష్మికి...జరిగినదంతా, ఇంచుమించు వూహించి తెలుసుకొంది...ఇటు అన్న అటు తమ్ముడు...తాను వాళ్ళిద్దరి మంచీ కోరేదే? అన్న పరిస్థితుల ననుసరించి తా నతడికి సహాయపడా లనుకొంది. భర్తను కూడా బతిమాలి ఒప్పించింది. కానీ తమ్ముడు మూర్ఖుడయి కూర్చున్నాడు. అసలు రహస్యం బయట ఎలాగో పడిపోయింది. తా బట్టిన కుందేటికి మూడు కాళ్ళంటూ తమ్ముడు బయలుదేరి వచ్చాడు...రవణ ఏదో ఒకటి కచ్చితంగా తేల్చుకుంటేగాని వెళ్ళడు... అన్న కనుకూలంగా నడిచే తమ్ముడికోసం వస్తుందని తమ్ముడి అనురాగం తాను వాంఛిస్తే అన్నకు అనుకొన్నట్లుగా కాకుండా అన్యాయం చేయటం మవుతుంది. అంతేకాదు. అరడజను మంది ఆడ పిల్లలకు పెళ్ళి చేయవలసిన అన్న యిరుకున పడతాడు...

కొద్దికాలం పై విధంగా ఆలోచించిన ఆదిలక్ష్మి... తమ్ముని వంక చూసి: "నువ్వు పెద్దగా చదువుకొన్నా...విచక్షణా జ్ఞానం నీకు ఏర్పడలేదు తమ్ముడూ..." అంది.

"ఏంది?" అన్నాడు రవణ...

"నీ పట్టుదలే నువ్వు ప్రధానంగా భావిస్తున్నావు గాని... మంచి చెడ్డలు నువ్వు యే మాత్రం గుర్తించటం లేదు."

"అంటే"—విలాగో—అప్పటికి తోచింది కాబోలు మంచంమీద కూర్చుని అన్నాడు రవణ...

"అన్నయ్యది పెద్ద కుటుంబం... అందులో వాడికి ఆరుగురు ఆడ పిల్లలు..."

"నాకు మాత్రం ఆడపిల్ల లేదా?"

"ఒక్కగాను ఒక్క పిల్ల... వయస్సు రానిది... నాలుగయిదు సంవత్సరాలవరకూ—దానికి హడావుడి లేదు...."

"అయితే—అన్న కూతురు లక్ష్మికే పెళ్ళి హడావుడి అంటావ్"

"అవును. లక్ష్మికి పెండ్లి యీడు వచ్చింది... అయిదారు నూసాల్లో విధిగా దానికి పెండ్లి చేసెయ్యాలి....అన్నయ్య—ప్రస్తుత కుటుంబ పరిస్థితుల్లో యితరత్రా సంబంధాలు చూసి, అనుకూలమైనది నిగ్రహించుకు రాగలడా నువ్వే చెప్పు?"

"అయితే... నేను కుబేరుని విధంగా ధనపురాశి పోసుకు కూర్చున్నా నంటావ్?"

"నేనా మాట అనను. కానీ...వాడి మీద నువ్వే అనేక రెట్లు నయం. ఉద్యోగం చేస్తూ, కొద్దో గొప్పో నువ్వు నిలవ చేసుకొన్నావు. వాడి కటువంటి నిలవేదీ చెప్పు?"

—రవణకు, అక్కమాటలు యేం రుచించలేదు. "నువ్వు పాక్షికంగా మాటాడుతున్నా వక్కయ్యా... ఏం బావా...అంతేనా?" అన్నా డతను....

"మీ మాటల మధ్య నే కల్పించుకో తలచలేదు." "ఏదో విధంగా దారికి వస్తే సంతోషిస్తాను..." అన్నాడు మూర్తి.

"బి.ఏ. దాకా చదువు వెలిగించిన—నువ్వే మంచి చెడ్డ లాలోచించకుండా యీ విధంగా మాట్లాడుతున్నావంటే...నా కెంతో బాధగా వుంది తమ్ముడూ... నేను మీ యిద్దరి మంచీ కోరేదాన్నే. పెద్ద కుటుంబాన్ని యీదుతూ ఆరుగురు ఆడ పిల్లల పెళ్ళిళ్ళు చేయటం —అన్నయ్యకు చాలా కష్టం ... అందువల్ల—వాడి చెల్లెలుగా ...నే చేయకల్గిన సహాయం యిది ఒక్కటే మరో విధంగా బావించకు..." ఈలా ఆదిలక్ష్మి చెబుతూంటే...

రవణ మంచంమీద నుండి లేచి: "అయితే లక్ష్మిని మీ అబ్బాయి కిచ్చి పెండ్లి చేసుకొన నిశ్చయించుకొన్నా వన్నమాట"—అన్నాడు...

"నే నిశ్చయించుకోవటమేమిటి... మీ రంతా అలా ఆలోచించి చేస్తే బాగుంటుంది..." ఆదిలక్ష్మి తమ్ముడి వంక చూసింది. రామ్మూర్తి గూడా—అది న్యాయం అన్నట్లుగా—బావమరది వైపు చూశాడు.

కానీ...రవణ తీవ్రంగా: "అయితే అక్కయ్యా! మా శ్యామలను...మీ అబ్బాయికిచ్చి పెండ్లి చేసుకొనే తలంపు మీకు లేదన్నమాట"—అన్నాడు...

"ఉంది తమ్ముడూ... కానీ నాకు ఉన్నది ఒక్కడేగా"—ఆదిలక్ష్మి ఆ తీవ్ర పరిస్థితిలోనే నవ్వింది...

"అయితే వీలు లేదంటావా?"

"నే అలా యెలా గంటానురా...మీరిద్దరూ నాకు కావలసిన వాళ్ళే...ఈ తోడ బుట్టినవు—సంపత్తి లాని కోక మారయినా తీసుకువెళ్ళ—కొత్త చీరె పెట్టినాళ్ళు మీరు...మీరు కాకుండా...మరి నన్ను తీసుకువెళ్ళి, ఆదరించేవా ళ్ళెవరయ్యా" అంటూంటే—

"అక్కయ్యా! ఈ డొంక తిరుగుడు సవాధానాలు మరెందుకూ? నీ వుద్దేశం కచ్చితంగా చెప్పేయ్"— అన్నాడు రవణ.

"నువ్వు కోపగించవు కదా?"—ఈలాగన్నీ ఆదిలక్ష్మి తమ్ముడివైపు చూసింది.

"కోపం దేనికి?"—కోపంతోనే అన్నాడు రవణ.

"అన్నయ్య కోర్కె ప్రకారం వాడిచ్చేస్తా తమ్ముడూ. వా డెంతో సంతోషిస్తాడు..."—ఈలా ఆదిలక్ష్మి యింకా యేమిటో చెప్పబోతూంది....

కానీ...రవణ వినిపించుకోకుండా: "సరేనులే! ఇంతటితో నాకూ నీకూ సరి...నాకు నువ్వు అక్కయ్య లేదనుకుంటాను" అంటూ వడిగా యివతలకి వెళ్ళిపోయాడు.

రామ్మూర్తి తెల్లపోతూ భార్యవైపు చూశాడు. అది మిట్ట మధ్యాహ్నం...ఎండ తీవ్రంగా వుంది—ఇంటికి వచ్చిన అతిథి భోజనం చేయకుండా వెళ్ళి పోతున్నాడు. ఆదిలక్ష్మి అంతా గ్రహించి—"సరి... మీ శ్యామలనే మా ప్రసాదుకు చేసుకుంటాను. ముందు భోజనం చెయ్యి"— అంది!

అంతే! వెళ్ళిపోటానికి సంసిద్ధుడైన రవణ మంద హాసంతో, యింటిలోకి వస్తూ: "మా అక్క హృదయం నాకు తెలుసు. ఏమో యింతడి అంగీకరించి నట్లేనా? ఏం బావా" అన్నాడు.

"నా కేం తెలియటంలేదు. అంతా మీ యిష్టమే" అన్నాడు రామ్మూర్తి.

"మరయితే బాధే లేదు. మా అక్క మాట మీద నాకు నమ్మకం వుంది"—అంటూ, కాళ్ళు కడుక్కొనపోయాడు రవణ. ఆదిలక్ష్మి అక్కడినుంచి గదిలో భోజనపు యేర్పాటులు చేస్తూ యేమిటో ఆలోచించ సాగింది.

✦ ✦ ✦

ఆ మర్నాటి వుదయం—

పదకొండు గంటల వేళ, బడినుంచి, యింటికి వచ్చిన, అనంతరామయ్య వడిగా యింటిలోకి వచ్చి "చూశావుటే...మా చెల్లెలు యేం చేసిందో నూ"— అన్నాడు.

నిజానికి శుభ దమ్ముడితోటి కోడలుతో జరిగిన చర్చ సంగతి భర్తతో యింతవరకూ చెప్పనేలేదు. చెప్ప వలసిన అవసరం కూడా ఆమెకు కలుగలేదు...

"ఏమిటండీ...ఒదినగారు యేమన్న దేమిటి?"— అనడిగిం దామె అమాయకంగా.

"మనం రహస్యం అనుకొన్న విషయం యేలా బయట పడిందో యేమో విన్న రవణ, ఆదిలక్ష్మి గారింటికి వెళ్ళాడట... ఏమన్నాడో ఏమో..."సరే మీ అమ్మాయినే చేసుకుంటాంలేరా" అంది టడి. ఇంకేం వుంది—మా రవణ మంచిదినం చూసి, తాంబూలాలు పుచ్చుకుంటానని—పురుషోత్తము శాస్త్రి బతో అన్నాట్ట. బడి వదిలినాక, వచ్చేస్తుంటే—మార్గ మధ్యంలో శాస్త్రిలు కన్పడి చెప్పిన సంగతి యిది..."మీవెళ్ళ గారి అబ్బాయికి—యింతకీ యిచ్చేది మీ అమ్మాయినా లేక మీ తమ్ముడిగారి అమ్మాయినా" అని అతడు ప్రశ్నిస్తే—యేమని జవాబు చెప్పేది? తగ పోయి: "ఎవరిని చేసుకొన్నా సంబరమే అంటూ" వచ్చేశాను. ఇంతకీ అసలు మన సంగతి యేలా బయట పడిందంటావ్? ముందు మనం చేయవలసిందేమిటి?" అనంతరామయ్య అంటూంటే, సుభద్రమ్మ తెల్ల బోతూ: "అయితే మీరు, మరదితో యీ విషయం చెప్పలేదా?" అని ప్రశ్నించింది.

"పిచ్చి దానా...ఒక మూల వాళ్ళ అమ్మాయి కోసం వాడు ప్రయత్నం చేస్తూంటే నే నేలా చెబుతాను? ఇంటివరకు...చెలెలుగా రింటి కెళ్ళి వచ్చాను. అంతే."...అన్నా డనంతరామయ్య.

"అయితే కొంప మునిగింది. మీ మరదలు లలిత... ఆ మధ్యాహ్నమే నా దగ్గరకు వచ్చి తెలిసేటట్టుగా మాట్లాడింది. "నేను...ప్రసాదును వదులుకొన్నాం. మీ లక్ష్మినే చేసుకోండక్కయ్యా"—అంది... దాని మాటలు నిజమే అనుకొన్న నేను..."మీ అన్న గారు తెలుసుకొంటారు—తిరిగి దానికి చెప్పాను. అదే మన కొంప ముంచింది"—సుభద్రమ్మ, వెలవెలబోతూ అంది. అనంతరామయ్య పళ్ళు పటపటలాడిస్తూ "సరే అయితే అనకే. నీ నోట్లో నువ్వు గింజ దాగని వాళ్ళకే అన్నానా? ప్రమాదం మొదటికే వచ్చింది...లక్ష్మికి...వివాహం అయ్యే యోగ్యత లేదు."—అంటూంటే జాలి కలిగేలా భర్త వైపు చూసింది: "మీరు సంగతులు చెప్పాలని అది అంతా మాట వరసగా అన్నీ సిరింగా చెప్పాను. సరే వెళ్ళి జరిగిపోయింది. ఏమైనా ఒకసారి మీ సహోదరుని వెంటనే ఒక సారి వెళ్ళి...అతనితో కచ్చితంగా ఒడిగట్టండి......అతను మీ తమ్ముడు వాలంగా మాట్లాడతాడనే నా నమ్మకం."...అంది అమాయకంగా సుభద్రమ్మ.

"నువ్వు చేసిన ఘన కార్యానికి తిరిగి అంతా మొదటికి వచ్చింది...యే మనసుతో... యేమో... "వెళ్ళి, పడేసి వెళ్ళి తేల్చుకు వస్తా. నువ్వు త్వరగా అన్నం పట్టించు" అంటూ అనంతరామయ్య ఒట్టలు మారు కుంటూ వుండగా తాను చేసిన పనికి నొచ్చు కుంటూ సుభద్రమ్మ వంటింటిలోకి వెళ్ళిపోయింది.

✦ ✦

ఆ సాయంకాలం—

నాలుగు గంటల వేళ...అనంతరామయ్య చెల్లెలు గారి గ్రామం చేరుకున్నాడు. బస్ దిగి వా ళ్ళింటికి చేరుకొనే సమయానికే—బావమరది రామ్మూర్తి కూడా వూళ్ళోంచి, తిరిగి యింటికి వచ్చాడు....అది లక్ష్మికి, అన్న రాక ఆశ్చర్యం కలిగించలేదు. అనే—అతడు వస్తాడని వూహించింది కూడా!

రామ్మూర్తి బావగారిని యేమిటేమిటో ప్రశ్నలు వేశాడు. అనంతరామయ్య తమాషాగా జవాబులు చెప్పి చివరకు: "ఏముంది... రవణ యిక్కడికి వచ్చాడని తెలిసిందిలే...వాడు వూళ్ళో యేమిటో చెబుతూంటే నా కిన్ని ఆదుర్దా కొద్దీ యిక్కడికి పరుగెట్టుకు వచ్చాను. బావా—నీది విశాల హృదయమని నాకు తెలుసు...చెల్లెలు దూర దృష్టితో బాగా ఆలో చిస్తుంది" అంటూంటే,

"మరేం లాభం అన్నయ్యా! రహస్యంగా వుంచమన్న సంగతి బయటపడింది. నే నిదివరకు అన్నట్టుగా... రవణ వచ్చినా నాహంగామా చేశాడు. "నేను కావాలంటే—మా శ్యామలను మీ అబ్బాయికి చేసుకోండి. లేకుంటే మీకూ నాకూ సంబంధం లేదు— అన్నాడు. ఎన్నోవిధాలుగా వాడికి చెప్పాను; బ్రతిమలాడాను. వాడు లొంగలేదు... మొండి పట్టు దలలోనే నా గుండెపోయూడు. మరేం చేయను? అందులో మిట్ట మధ్యాహ్నం వేళ... పొట్ట సిరి, సిరి సంటూంటే వాడు వచ్చి: "ఈ సంగతి తేల్చండి. మీరు అంగీకరిస్తే నే నీ యింట భోజనం చేస్తాను. లేకుంటే వెళ్ళిపోతాను"— అన్నాడు. చివరకు "సరే. మీ అమ్మాయి నే చేసుకుంటాములే తిను బాబూ!"—అని నేను అనవలసివచ్చింది. అప్పటికి వాడు దారికి వచ్చాడు—" అంది.

అనంతరామయ్య క్రుంగిపోతూ: "నువ్వు మాట నరకు—అప్పటికలా అన్నావని నాకు తెలుసు. నా పరిస్థితులు నీకు తెలుసుగా" అనాడు...

"అన్నీ తెలుసుగానే ఆలోచించాను. అన్నయ్యా—నాల్గు యెంతగానో బ్రతిమాలాను.... కాని వాడు దారికి రాలేదు. నీ కుటుంబం పెద్దదయినా నీకు మంచి పేరు తెలుసు.... ఏ తోబుట్టువులైనా అన్న దమ్ములకు దూరంగా వుండాలని వుంటుందా? జరిగి పోయింది జరిగి పోయింది... నీ పుట్టెడు శ్వాసని మార్చుకో, అమ్మాడి కలియక కోరుతూ వాళ్ళఅమ్మా యిని మా అబ్బాయికి చేసుకుంటా నన్నాను. నారు పోసిన దేవుడు నీటి నిమ్మకుండా వుండడు లే"— అని అది లక్ష్మి తెలివి తేటలుగా జవాబు చెబుతూంటే,

అనంతరామయ్య మూర్ఖంగా: "ఆ మాత్రం చెదంతం నాకూ వచ్చులే. వాడు నీకు కావాలి గనుక వాడి కను కూలంగా మాటా డతన్నావు. మరి యీ అన్న నీ కక్కర్లేదన్న మాటేగా?" అంటూ వడిగా బయటకు వచ్చేశాడు. రామ్మూర్తి, ఆదిలక్ష్మి అనంత రామయ్యను బ్రతిమాలుతూ, అతడికి అడ్డం వచ్చారు. కాని—వాళ్ళను నెట్టి కొని: "మరి నేనెందుకు లెండి? నీకూ నీ కుటుంబానికీ సంబంధమే లేదు" అంటూ అతడు వేగంగా బస్ స్టాండ్ వైపుకు నడిచాడు....

రామ్మూర్తి, అతడి భార్య ఆదిలక్ష్మి, తెల్ల బోవటంతప్ప అప్పట్లో మరేమీ చెయ్యలేక పోయూర్లు.

✦ ✦

మరో పది రోజుల అనంతరం—

అనంతరామయ్యకు, అతడి చెల్లెలు దగ్గరనుంచి ఓ వుత్తరం వచ్చింది. ఆ సమయానికి, యింటనే వున్న అతగాడు ఆ వుత్తరాన్ని యీలా చదువు కొన్నాడు:

అన్నయ్యకు

నమస్కారాలు

ఇటు నువ్వూ, అటు తమ్ముడూ నాకు కావలసిన వాళ్ళే. మీ యిరువురి మంచీ నే నర్వదా కోరు కుంటూ వుంటాను. నీ కుటుంబం పెద్దది కనక— అందులోనూ ఆరుగురు ఆడ పిల్లలు కనక— ఒకే పిల్లకు పెండ్లి అయినా మంచిదే అనుకొని మా ప్రసా దుకు, మీ లక్ష్మి కిచ్చి పెండ్లి చేదా మనుకొన్నాం. ఆ సంగతి తాంబూలాలు పుచ్చుకొనేవరకూ రహస్యంగానే వుంచవలసిందని నేను నీతో చెప్పాను. కానీ ఆ రహస్యం బయట పడింది. తమ్ముడు రవణ కోపపడుతూ మిట్ట మధ్యాహ్నం వేళ మా యింటికి వచ్చి నిష్ఠూరంగా మాట లన్నాడు. అందువల్ల నేను శ్యామలనే నా కోడుల్ని చేసుకొందామని అభిప్రాయం మార్చుకొన్నాను.

తమ్ముడి మీద అన్ని విధాలా పెద్ద వాడివి నువ్వు కాని యీ తోబుట్టువు—తిన్నగా అర్థం చేసుకొన కుండా మూర్ఖంగా యేమిటేమిటో అనేసి... చీకటి పడుతూంటే వుండకుండా వెళ్ళి పోయావు.

మీ యిద్దరూ నాకు కావలసిన వాళ్ళే! మీ యిరు వురి మంచీ నే యెల్లప్పుడూ వాంఛిస్తాం దేదాన్నే. ఆ కారణం చేతనే—యితర సంబంధాలు పెద్ద కట్నా లతో మా ప్రసాదుకు వస్తున్నా, మీ బావగారి నేలాగో ఒప్పించి "గొడవ లేకుండా యేదో విధాంగా చెయి" అని ఆయన చేత అనిపించుకొన్నాను. ఆయనే

(మిగతా 62 వ పేజీలో)

తెల్ల వెంట్రుకలను పోగొట్టును
(గవర్న మెంటు రిజిష్టర్డు)
రంగు అనుకొని మోసపోవద్దు. అది శాస్త్రీ యము. మా సువాసనగల "మన్ మోహిని హేర్ ఆయిల్" అనేక వనమూలికలతో ఆయుర్వేద పద్ధతిలో తయారైనది. 60 సంవత్సరముల వయస్సువరకు వెండ్రుకలను నల్లగావుంచును. కొద్దిగా నెరసివుంటే ఒక సీసా రు. 3-8-0. 3 సీసాలు రు. 9-0-0. సగము నెరసివుంటే ఒక సీసా రు. 5-0-0. 3 సీసాలు రు. 12/- పూర్తిగ నెరసివుంటే ఒక సీసా రు 7/- 3 సీసాలు రు 18/- లు
BEHAR LABORATORIES
(58) P.O. Rajdhanwar (H. Bagh)

# మందపాలోపాఖ్యానం

(46 వ పేజీ తరువాయి)

లోకాలకు వెళ్ళినవాడు. ఎక్కడ ఉంచినా తనకు పుణ్యలోకాలలో ప్రవేశం చిక్కలేదు. అప్పుడు తాను దేవతలను కనుక్కున్నాడు.

అప్పుడు వారన్నారు.... "స్వామీ, మీరెంత తపస్సు చేసినా, ఎంత పుణ్యం సాధించినా సంతానవంతులు కాదు. పుత్రులు లేనివారికి పుట్టుగతులుండవు పుణ్యలోకాల మాటేమిటి...." అన్నారు.

సరే వెంటనే తాను తిరిగివచ్చి మానవులలో సంతానవతులు కావడం చాల ఆలస్యమనీ, పక్షులలో అతి శీఘ్రంగా కానవ్వునని భావించి నాడు జరిత అనే ఆడ పక్షిని చూసి పెళ్ళి చేసుకున్నాడు. సంతానం కన్నాడు. అప్పుడు వాని గతి ఏమైనదో తెలియదు.

వెంటనే పరువెత్తినాడు. ఖాండవం కాలిపోయింది కానీ తన పక్షి భార్యా పిల్లలూ ఉన్న చెట్టుమాత్రం అట్లే ఉన్నది.

ఒక్కొమ్మడిగా వారిని కావలించుకొని అమితానంద భరితుడైనాడు.

అయనే మహాముని మందపాలుడు. ఆయన వృత్తాంతమే ఈ మందపాలోపాఖ్యానం. ఇది మహాభారతం ఆది పర్వం లోనిది.

ఎంత చక్కటి కథ. ఎంత చక్కటి భావన.

(ఆలిండియా రేడియో ప్రసారితం)

# కలిసిరాని సంబంధం

(19 వ పేజీ తరువాయి)

గొడవలేకుండా, మీకు సహాయపడటానికి సువుఖుడు. కానీ తగువులాట పెద్దది అయింది. అన్నదమ్ములుగా పుట్టినా—పెద్ద శత్రువులుగా ప్రస్తుతం యిద్దరూ అయిపోయారు. ఒకరితో ఒకళ్ళు ప్రస్తుతం మాటాడుకోవటం లేదని మన పొరుగింటి దాసుగారి సుబ్బులు చెప్పగా విని యెంతగానో విచారించాను.

నాకు కలిగింది ఒక్కగా ఒక్క బిడ్డడు. అందువల్ల నేను మీలో ఎవరికో ఒకరికే సహాయపడ కలుగుతాను. అయితే ప్రస్తుత పరిస్థితిలో మీలో ఏ ఒకళ్ళకి సహాయపడినా మరొకళ్ళకి కోపం వస్తుంది. అందువల్ల మీరు నాకు కావలసిన వాళ్ళు గనక... మీ అభిమానం నేను కోరుకుంటున్నాను గనక... నే మీ యిద్దరకూ యిష్టంగా వుండాలంటే ఒక్కగా ఒక్కటే మార్గం వుంది. అదే మీలో యే ఒక్కరికీ సహాయపడకుండటం. మీకు మా సంబంధం కలిసి వచ్చేదయినా మీరు కలసి రాకుండా చేసుకొన్నారు.

ఇంతకీలమే అబ్బాయికి మాధవరం ఆకేళ వారి సంబంధం అయిదువేల నూట పదహార్ల కట్నంతో నిశ్చయమయింది. పిల్ల మా అందరకూ నచ్చింది. తాంబూలాలు గూడా పుచ్చుకొన్నాం. మరి, ముహూర్తం నిరయం చేయటమే తరువాయి.

నీ మీదా... తమ్ముడి మీదా నాకెంతో ప్రేమవున్నది. మీకు సహాయపడాలని యెంతో ప్రబలాట పడ్డాను. కానీ అంతా వ్యతిరేకమే అయింది. నా మనస్సును నువ్వు తిన్నగా అర్థం చేసుకోనకుండా అదోవిధంగా ప్రవర్తించావు...

ఏ మనుకుంటేనేం—అంతా అయిపోయింది.

పూర్వ విధంగానే—మీ అన్నదమ్ములు, ఆప్యాయంతో నన్ను చూడమని కోరటంకంటే, నే వేరుగా కోరే దేముంది? తమ్ముడికి కూడా ఈ విధంగానే పుత్తరం వ్రాస్తున్నాను.

ఇట్లు,
నీ చెల్లెలు,
కే. ఆదిలక్ష్మమ్మ (వ్రాలు)

ఉత్తరం చదవకొన్న అనంతరామయ్య కళ్ళు చెమర్చాయి. "ఏ మనుకుంటే యేం ప్రయోజనం? అంతా జరిగిపోయింది... ఆదిలక్ష్మి తెలివైనది. మా అన్నదమ్ములు అమానుషంగా ప్రవర్తించినందుకు చక్కగా న్యాయం చేసింది. ఆదిలక్ష్మి సంబంధం మాకు కలసి వచ్చేదే అయినా... యీ విధంగా కలిసిరానిదయిపోయింది. ఏమయినా ఈ దురదృష్టమంతా నాదే"—అనుకొన్నా డతను.

# పూలరాసిలో

(9 వ పేజీ తరువాయి)

రిక్షాలో ఎక్కుతూ గుమ్మంలో నిల్చున్న రంగారావుతో మళ్లీ ఓ సారి చెప్పాడు. ఈ సారైనా ఆమె కనిపిస్తుందేమోనని ఆశగా చూశాడు. రిక్షా కదులుతూ వుండగానే రంగారావు లోపలికెళ్లాడు. తలుపు గడియ్యి వేసుకున్న శబ్దం కూడా వినిపించింది.

"ఏమిటిది? ఏమైందో!" అని కలవర పడ్డాడు కాంతారావు.

రిక్షా వేగంగా పోతోంది. గంట గణగణ మోగుతుంటే ఒక శ్లర్రుడు రిక్షా ప్రక్క పడబోయి పక్కకి జరుగుతాడు. ఎప్పటి కప్పుడే గండం గడిచినట్టుగా వుంది.

"హేమా! మళ్లీ యింకో కూలీ దొరకదేమోనని ఆదుర్దా గాబోలు..." అనుకున్నాడు కాంతారావు.

రిక్షా స్టేషన్ చేరుక్కుంది. రోడ్డు ప్రక్కన జ్యోతిష్కుడి చుట్టూ జనం మూగి వున్నారు. ఒక చోట ఒకడు ఒక పెద్ద కొండచిలువను మెడ చుట్టూ మూడు చుట్లు త్రిప్పుకుని వీధిలో చెలుత న్నాడు. వాడికీ జ్యోతిష్కుడి చుట్టూ ఎంత దగ్గరగా మూగారో, అంత దగ్గరగా మూగలేదు. అంతా దూరదూరంగా నిల్చున్నారు. మీద పడుతుందేమోనని!

"పెళ్లంతా పెట్టుకొనమే...!" అని నవ్వుకున్నాడు.

"పెళ్లి కోసం కాకుండా యెవరైనా క్లైవ అయితేనే ...'ఎవరూ వుండకపోవా! ...ఎందుకుండరూ!' వుంటారు..."

ప్లాట్‌ఫారం మీద కొచ్చేసరికి రాజన్ చక్కరకేళీలు కొంటున్నాడు. గిరిటో జేరవాడుతున్నాడు.

"వచ్చారా! వుంగరం? వుందిగా! ...చూడండి... పెళ్ళి! మన కన్ని కావాలి డబ్బు చాలా!" అనడిగాడు.

"ఓ!" అంటూనే కాంతారావు ఒకసారి చూస్తూ తేలబోయాడు. అతని ముఖంలో ఆశ్చర్యం, భీతి, కించిదానందం గోచరించాయి. ఆ క్షణం నుంచి తన దృష్టిని మరల్చుకోలేకపోయాడు.

## 10

(ట్రంకుపెట్టె మీద మోకాళ్లకు మోచేతులు గొలుపెట్టి అరచేతుల్లో గడ్డం పెట్టుకుని నిటారుగా అయి కూర్చున్న శశి కనిపించింది.

జుట్టు కొద్దిగా రేగివుంది. మామూలుగా దువ్వుకున్నట్టు లేదు. గోళ్లతో రేగిన జుట్టును వెనక్కు అణచినట్టు తెలుస్తోంది. చీర మామూలుదే! ప్రత్యేకం ప్రయాణం కోసం కట్టుకున్నది గాదు.

ప్లాట్‌ఫారం మీద ఆలహాటుగానూ, అందాల కోసమూ తిరిగేవాళ్ళు ఆమెను వాళ్లా వికితంగా చూస్తున్నారు..